# విజయం
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 08

బుధవారం / మే 24 / 2023






# తోకగాళ్లు.. మాటలు జాగ్రత్త

- పువ్వాడను విమర్శించే స్థాయి మీకుందా..?
- మీ స్థాయిని తెలుసుకుని మాట్లాడితే మంచిది
- అక్రమార్కులు, అభివద్ధి ప్రదాతను విమర్శిస్తే ఊరుకుంటామా..?
- పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి
- పొంగులేటి అనుచరులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన మంత్రి అనుచరులు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

నాలుగు తోకలు కలిసి తందాన అంటుంటే తైతక్కలాడుతున్న పొంగులేటికి, పువ్వాడ అజయ్ కుమార్ చరిత్ర ఏందో తెలియడం లేదని, తొగాళ్లు జాగ్రత్తగా మాట్లాడాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుచరులు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఖమ్మంలో కొందరు దిక్కు ముక్కు లేనోల్లు ముఖ్య మంత్రి కేసీఆర్ మీద, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వాళ్లకు చూసి వాళ్ళ అనుచరులు తోక గాల్లు పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం మీ స్థాయికి తగదని, మీ స్థాయిని తెలుసుకుని మాట్లాడితే బావుంటుంది అని హితువు పలికారు. మిగతా 2లో..

## పువ్వాడకు పూనకలు
# లోడింగ్..!

- పొంగులేటిని చూస్తే పువ్వాడకు పూనకం వస్తుంది
- ఆత్మీయ సమ్మేళనాకు వచ్చే జనాన్ని చూసి ఫ్రస్టేషన్ వస్తుంది
- మంత్రి పక్కన కట్టెప్పలున్నారు.. జాగ్రత్త సార్
- నేను ప్రమాణం చేస్తా.. నువ్వు సిద్ధమేనా..?
- విలేకరుల సమావేశంలో పొంగులేటి అనుచరులు మువ్వా, స్వర్ణకుమారి, నగేశ్ యాదవ్

2

# మువ్వా.. మూసుకో..



- మంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదు...
- కుంభకోణాలకు కేంద్ర బిందువు నీవా మాట్లాడేది..
- రైతుల పేరిట చేసిన దోపిడీ...నీపై వున్న కేసులు మరిచితివా..
- నీకు దమ్ముంటే నీవు తెచ్చుకున్న స్టేను ఉపసంహరించుకొని విచారణకు సిద్ధంగా ఉంటావా అని అందుకు సిద్ధమేనా...
- బచ్చా అనే పదం వాడిందే...నీ పొంగులేటి.. ఆతర్వాత మీకు సమాధానం కోసమే మా కౌంటర్లు..
- మీ మైండ్ దొబ్బిందేమే ఒకసారి టెస్ట్ చేయించుకోండి..
- బారాసా ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహ్మద్ తాజుద్దీన్.. 2లో...



# పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
## అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం మే,23(విజయం న్యూస్): మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మన ఊరు- మన బడి క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల పునః ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తవ్వాలని, ఆ దిశగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి వరకు 104 పాఠశాలల్లో పనులు పూర్తి చేయడం జరిగిందని వాటిలో 17 పాఠశాలలను ఇప్పటికే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మరో 57 పాఠశాలలు ప్రారంభానికి సిద్దం చేయడం జరిగిందన్నారు. 414 పాఠశాలల్లో గ్రీన్‌చాక్ బోర్డ్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన పాఠశాలల్లో పెయింటింగ్, 3లో..

# పేదల ఆశా కిరణం ఎంపీ నామ

- సేవా తత్పరతకు నిదర్శనం నామ
- ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు రూ.7.15 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

ఖమ్మం, మే 23(విజయం న్యూస్): పేద ప్రజల ఆశాకిరణం ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 15 మందికి రూ.7.15 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఒక వైపు నిత్యం పేదలకు చెక్కుల రూపంలో భారీ ఎత్తున ఆర్థిక సాయం అందిస్తూనే మరో వైపు నామ



ముత్తయ్య ట్రస్ట్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్న ఘనత ఒక్క ఎంపీ నామ నాగేశ్వరరావుకే దక్కుతుందన్నారు. ఏ ఆపద వచ్చినా నేనున్నాంటూ ముందుకు వచ్చి పేదలను ఆదుకోవడం ఆయనలోని సేవా తత్పరతకు నిదర్శనమన్నారు.

వివరాలు 03లో..

# పువ్వాడకు పూనకలు లోడింగ్..!

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):**



పొంగులేటిని చూస్తే మంత్రి పువ్వాడకు పూనకాలు వస్తున్నాయి. జననేతకు వస్తున్న ఆధారణ చూసి ఫ్రస్టేషన్ లోకి వెళ్తున్నారు. జనసందోహాన్ని చూసి భయాందోళనకు గురవుతున్నారు. ఆ భయంతో ఏమేమో మాట్లాడుతున్నారు.. అవన్నింటిని ప్రజలందరు మస్తు గమనిస్తున్నరు.. మీ పప్పులు జనాల వద్ద ఉడకవ్.. జననిర్ణయంలో కొట్టుకపోవడం ఖాయం అటూ డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో పొంగులేటి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం చూసి పువ్వాడ అజయ్ కుమార్ కు పూనకం వచ్చిందని, వచ్చిన జనసందోహాన్ని చూసి తట్టుకోలేక ఫ్రస్టేషన్లో ఏమేమో మాట్లాడుతున్నాడని పొంగులేటి అనుచరుడు మువ్వా విజయ బాబు ఫైర్ అయ్యాడు. మంగళవారం శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మువ్వా మాట్లాడుతూ.. 30 ఏళ్ల పాటు కాంట్రాక్టర్ గా కష్టపడ్డ జీవితాన్ని త్యాగం చేసి కన్నీటిని, చేమటను కార్చి పొంగులేటి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చాడని అన్నారు. కానీ పువ్వాడ నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్ లో ఎక్కడ కష్టపడి ఇంత ఆస్తులు, ఇంత డబ్బు సంపాధించారో ఉమ్మడి జిల్లా ప్రజలందరికి తెలుసని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టర్ అయిన తరువాత రాజకీయ నాయకుడు అయ్యారని, పువ్వాడ అజయ్ రాజకీయ నాయకుడైన తరువాత కాంట్రాక్టర్ అవతారమెత్తి అవినీతి మయంలో మునిగి తెలుతున్నారని ఆరోపించారు. కూనవరంలో దేంతో మీ ప్రస్థానం మొదలైంది.. ఖమ్మంలో కోట్లకు ఎలా పడగలెత్తారో చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజలందరికి మీ గురించి తెలుసని అన్నారు. పొంగులేటి అక్రమంగా సంపాదించాడని ఇప్పుడు మాట్లాడుతున్న మీరు.. మీ పార్టీలో ఉన్నప్పుడు ఈ విషయం గుర్తుకురాలేదా? అని నిలదీశారు. ప్రభుత్వం మీ చేతిలో ఉంది, మంత్రిగా పనిచేస్తున్నావు.. ఐటీలు, సీబీఐలు మీ చేతిలో ఉన్నారు. ఎందుకు ఆయనపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అన్ని సంస్థలు మీ చేతిలోనే ఉన్నాయని, పొంగులేటి నిజంగా తప్పు చేసి డబ్బులు సంపాధిస్తే ఇప్పటికైనా మీకు ఇష్టమైన సంస్థలతో విచారణ చేయించుకోవచ్చని అన్నారు. ఒక వైపు పొంగులేటి అస్తులపై, మరో వైపు మంత్రి పువ్వాడ అస్తులపై ఒకే సారి సీబీఐ విచారణ చేయించేందుకు మేము సిద్దంగా ఉన్నామని, మీరు సిద్దమేనా..? అని ప్రశ్నించారు. కొత్త బస్టాండ్ నిర్మాణ వ్యయాలేంటి?, గోళ్లపాడు ఛానల్ ద్వారా దండుకున్నదేంతో? అందరికీ తెలుసన్నారు. బైరటీస్ అక్రమ వ్యవహారంపై త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

## అవినీతి చేయలేదని ప్రమాణం చేస్తా..నువ్వు సిద్దమేనా..?: మువ్వా

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చుట్టు ఉన్నవారంత అక్రమార్కులేనని, దొంగలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంగ్యంగా మాట్లాడుతున్నారని, మేము అవినీతి, అక్రమాలు చేయలేదని నిరూపించుకుంటామని అన్నారు. నేను డీసీసీబీ చైర్మన్ గా ఉన్నప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదని అన్నింటికి లెక్కలున్నాయని వెల్లడించారు. నేను అవినీతి చేయలేదని, అక్రమాలకు పాల్పడలేదని, తడిబట్టలతో మీరు కట్టించిన అష్టలక్ష్మీ గుడి దగ్గర ప్రమాణం చేయడానికి వస్తానని, మీరు ఎక్కడ అవినీతి చేయలేదని ప్రమాణం చేయడానికి మీరు సిద్ధమా..? అంటూ పువ్వాడకు సవాల్ విసిరారు. ఎవరేవ్వరు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారో జిల్లా ప్రజలందరు చూస్తున్నారని అన్నారు.

## మీ వద్ద కట్టప్పలున్నారు జాగ్రత్త

నా పక్కన ఉన్నవాళ్లంతా నిజాయతీ పరులని గొప్పలు చెప్పుకుంటున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు మువ్వా విజయ్ బాబు హితబోధ చేశారు. నీ పక్కన ఉన్నవాళ్లలో కట్టప్పలున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ పోటో జిల్లా పార్టీ ఆఫీసులో లేకుండా తీసేశారని, మొదట నీ పక్కన ఉన్న కట్టప్పల గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో నీ ఓటమి తప్పదు గుర్తుంచుకో అంటూ మువ్వా ఫైర్ అయ్యాడు.

## జర్నలిస్టులకు ఇండ్లు కట్టిస్తాం

పొంగులేటి అడగడం వల్లే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని మువ్వా విజయ్ బాబు అన్నారు. ఇండ్ల స్థలాలు వస్తున్నందుకు జర్నలిస్టులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇండ్ల స్థలం ఇచ్చిన తరువాత, ఆ ఖాళీల స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను మాత్రం పొంగులేటి తీసుకుంటాడని తెలిపారు. మద్దినేని బేబీ స్వర్ణకుమారి మాట్లాడుతూ పువ్వాడ నాగేశ్వరరావు పేరు చెడగొట్టొద్దని మంత్రి అజయ్ కుమార్ కు సూచించారు. శ్రీనివాస రెడ్డి పై ఆరోపణలు మానుకొని ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్పొరేటర్ దొడ్డా నగేశ్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఖమ్మంలో పువ్వాడపై పోటీచేసి గెలిచే బచ్చాను నేనే అని, అనవసరమైన మాటలతో కాలయాపన చేయకుండా పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మందడపు తిరుమల రావు, బోడా శ్రావణ్, మియా భాయ్, దుంపల రవి కుమార్, మందడపు నాగేశ్వరరావు , దుర్గా, నాగరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

# తొకగాళ్లు.. మాటలు జాగ్రత్త



కేసీఅర్ ని గద్దె దింపుతాం అని పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని, అసలు మీ వల్ల ప్రజలకు ఒరిగింది.. భవిష్యత్‌లో ఒరిగేది ఏమి లేదని గుర్తుంచుకోవాలి అని అన్నారు. రాజకీయాలు అంటే విలువలు ఉండాలి, నిబద్ధత ఉండాలి అని అన్నారు. జిల్లాలో రాజకీయ చైతన్యం నింపిన పువ్వాడ కుటుంబంకు ఓ చరిత్ర ఉందన్నారు. స్థాయిని మరిచి విమర్శలు చేయడం సిగ్గుచేటని, మా ఓర్పును చేతకాని తనం అనుకుంటే దాని పర్యవసానంగా చవి చూస్తారని హెచ్చరించారు. కేసీఅర్ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 గెలుస్తాం అని స్పష్టం చేశారు. మీ దగ్గర రాజకీయ నిబద్ధత లేదు, రాజకీయ ఎజెండా లేదన్నారు. ఎంతో చైతన్యమైన ఖమ్మం జిల్లా మీరు బ్రష్టు పట్టిస్తున్నరని విమర్శించారు. జర్నలిస్ట్ లకు ముఖ్యమంత్రి కేసీఅర్ ఇళ్ళ స్థలాల హామీని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాబినేట్ లో అమోదింప జేశారు. అది చాలా అభినందనీయమైన విషయం. కానీ మీరు దానిపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆరోపించారు.

## అవినీతి పరులకు మాట్లాడే హక్కులేదు:

## పునుకొల్లు నీరజ.. మేయర్..

అయ్యా విజయ్ బాబు మీరు బ్యాంక్ చైర్మన్ గా ఉన్న కాలం లో ఏం చేశారో మాకు తెలుసు.. నోరు తెరిస్తే మీరు తలకాయ ఎక్కడ పెట్టుకుంటారో ఆలోచించుకొండి, అవినీతి పరులకు మాట్లాడే హక్కు ఉందా..? అని ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ అన్నారు. బ్యాంక్ డబ్బులు, రైతుల సొమ్ముతో మీరు విదేశాల్లో భోగాలు అనుభవించి, విలసమైన టూర్లు వేసి ఏం..ఏం చేశావో మాకు తెలుసు. పత్తిత్తు మాటలు ఆపకపోతే మేము కూడా నోరు తెరవల్సి వస్తుంది.. జాగ్రత్త అని హెచ్చరించారు.. అడ్రెస్స్ లేని మీ నాయకుడిని చూసి చంకలు గుద్దుకొకంది.. మీ బాగోతం.. మీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి బాగోతం అన్ని బయట పెడతామన్నరు. నాణ్యతలోపం తో కాంట్రాక్ట్ లు చేసి, ముఖ్యమంత్రి కేసీఅర్ గారిని అడ్డు పెట్టుకొని వందల కోట్ల రూపాయలు సంపాదించి అనుభవిస్తున్న వు అది కేసీఅర్ దయవల్లే అని గుర్తుంచుకోవాలి. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కర్నాటి క్రిష్ణ, కమర్తపు మురళి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

# మువ్వా...మూసుకో..


**(ఖమ్మం నగరం-విజయంన్యూస్)**

ఖమ్మంను అభివృద్ధి గుమ్మంగా తీర్చిదిద్దుతూ.. అహర్నిశలు కృషి చేస్తున్న మా మంత్రిపై మీరు చేస్తున్న పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని మువ్వా విజయ్ బాబును భారత రాష్ట్ర సమితి ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ హెచ్చరించారు... రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై పొంగులేటి వర్గీయులు మువ్వా విజయబాబు చేసిన వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నట్లు ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహ్మద్ తాజుద్దీన్ అన్నారు.. నీమిట్టపల్లిలో వాటర్ ప్లాంట్ పేరుతో జనాల దగ్గర దోచుకున్న సంగతి జనాలు మరిచిపోయావనుకున్నావా అని, డిసిసిబి బ్యాంకులో చైర్మన్ పదవిని అధిరోహించి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి రైతుల పేరిట ఆసుపత్రి నిర్మించి దొంగ పత్రాలతో అడ్డదారుల్లో వెళ్లి కుంభకోణాలకు ఆధ్యుడివి అయింది నీవుకాదా...నీపై కేసులున్న మాట వాస్తవం కాదా... అవినీతి అక్రమాలకు పాల్పడిన నీవా.. మాట్లాడేది అని...మువ్వా చేసిన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.. నీకు దమ్ముంటే నీవు తెచ్చుకున్న స్టే ను ఉపసంహరించుకొని విచారణకు సిద్ధంగా ఉంటావా అని అందుకు సిద్ధమేనా అని సవాల్ విసురుతున్నట్లు తెలిపారు... ఊరించి...ఊరించి... ఏపార్టీలోకి వెళ్తారో...మీ నాయకుడికే తెలియని నాయకుల వెంట తిరిగే మీకు మరియు మీ నాయకుడికి ఖచ్చితంగా వైద్య చికిత్స అవసరమేనని అందుకు సిద్ధంగా ఉండాలని హితవు పలికారు..

# 41వ డివిజన్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేయర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం నగరంలోని 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ ఆద్వర్యంలో ఆ డివిజన్ లో "నూతన మేజర్ బాక్స్ డ్రైన్" నిర్మాణానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ శంఖుస్థాపన చేశారు. రూ.22లక్షల అంచనాలతో "చెరువు బజార్ హనుమాన్ టెంపుల్ వద్ద నుండి లకారం స్టలేజ్ డ్రైన్" వరకు 250 మీటర్లు పాటు ఈ డ్రైన్ ను నిర్మాణం చేయనున్నారు. 39,40,41 డివిజన్ల మెయిన్ బాక్స్ డ్రైన్స్ వాటర్ ఈడ్రైన్ నుండి లకారం వాగులోకి కలుస్తుంది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డీఈ స్వరూపరాణి, ఏఈ నవ్య జ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్,



డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు-చిన్ని,నవీన్, నాయకులు సాయిక్రిష్ణ, కొండల్, అప్పారావు, శంకర్, కోటేశ్వర్ రావు, నాగమణి, రెహానా, సుల్తానా, పద్మ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశించిన మంత్రి తన్నీరు**



**ఖమ్మం, మే 23(విజయం న్యూస్):**

సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి మంత్రి, రాష్ట్ర స్థాయి వైద్య శాఖ ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ఆరోగ్య భవనాల నిర్మాణాలు, జిల్లాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలలో అనీమియా సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తుందని, మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసామని ప్రస్తుతం మిగిలిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామని అన్నారు. పుట్టబోయే బిడ్డల ఆరోగ్యం, తల్లి సంరక్షణ కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ఉపయోగ పడుతుందని, ప్రతి గర్భిణీ స్త్రీకి 2 సార్లు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామని, రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం లాంచ్ చేయాలని మంత్రి తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6.84 లక్షల మంది గర్భిణీ స్త్రీలు ఉంటారని, 2వ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్, 3వ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ సమయంలో 2 సార్లు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ ఇస్తామని, రాష్ట్రవ్యాప్తంగా 111 కేంద్రాలను గుర్తించామని, అక్కడ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, దీనివల్ల అనీమియా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. కెసిఆర్ కిట్ పథకం వల్ల రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఎంఎంఆర్, ఐఎంఆర్ రేట్ల నియంత్రణలో దేశంలో 3వ స్థానంలో నిలిచామని, వంద శాతం ఇన్‌స్టిట్యూషన్ డెలివరిలు జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ వల్ల కూడా మంచి ఫలితాలు సాధిస్తామని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా 2038 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌లను మంజూరు చేశామని, 422 సబ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మరో 177 పనులు చివరి దశలో ఉన్నాయని, 610 నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 63 సబ్ సెంటర్ భవనాలకు భూకేటాయింపులు జరగలేదని, వీటిపై కలెక్టర్ లు శ్రద్ధ వహించి గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే భూములను ఎంపిక చేసి సబ్ సెంటర్ల కేటాయించాలని, సబ్ సెంటర్ లలో నిర్మాణం కోసం ముందస్తుగా జిల్లా ప్రజా పరిషత్తులకు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలకు నిధులను విడుదల చేశామని, వారం రోజులలో మరో 400 కోట్ల నిధులు విడుదల చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధుల సమస్య లేనందున త్వరితగతిన 766 సబ్ సెంటర్ల టెండర్ల ప్రక్రియ ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని, సబ్ సెంటర్ లను త్వరితగతిన వేగంగా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని, సబ్ సెంటర్ల నిర్మాణ పురోగతిపై కలెక్టర్లు తరచుగా రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు, బస్తీ, పల్లె దవాఖానాలు, డయాగ్నోస్టిక్ హబ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి అధికారులను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 3208 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, వీటిలో ఇప్పటికే 2995 మైల్డ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211 పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయాలని మంత్రి తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి కింద ఎంపిక చేసిన 1141 బి.ఎ.ఎంఎస్ అభ్యర్థులకు 6 నెలల పాటు బ్రిడ్జి కోర్స్ శిక్షణ అందించాలని వీటిలో ఇప్పటివరకు 708 మంది అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేశామని, 201 మంది అభ్యర్థులకు శిక్షణ ప్రక్రియ జరుగుతుందని, కంటి వెలుగు



కార్యక్రమం చివరి దశకు వచ్చినందున మిగిలిన అభ్యర్థులకు సైతం బ్రిడ్జి కోర్సు ప్రారంభించాలని మంత్రి పేర్కొన్నారు. 80 పనిదినాలలో రాష్ట్ర వ్యాప్తంగా కోటిన్నర మంది ప్రజలకు కంటి పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రి కలెక్టర్లను, వైద్య సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21.4 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, 17.08 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కంటి వెలుగులో లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న 737 బృందాలలోని స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎమ్ లు, వైద్యాధికారులను ఆసుపత్రులలో విధులకు పంపాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆప్తామాలజిస్టులను మిగిలి ఉన్న కంటి వెలుగు బృందాలకు అటాచ్ చేసి మరింత విస్తృతంగా ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. సిపిఆర్ శిక్షణ పై వైద్యాధికారులు శ్రద్ధ వహించాలని, నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు సి పి ఆర్ పై శిక్షణ కార్యక్రమంలో నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 15 రోజుల పాటు తీవ్రమైన ఎండలు ఉంటాయని, ఎండల కారణంగా వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన సూచనలు సలహాలు అందజేయాలని, ఉపాధి హామీ కార్మికులు పనిచేసే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఎంబీబీఎస్ వైద్యుల నియామకానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య కళాశాల కు కేటాయించిన 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల లో 6 గురు ఇప్పటికే రిపోర్ట్ చేసినట్లు, మిగతా వారు నేడు రిపోర్ట్ చేయనున్నారని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులతో సబ్ సెంటర్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, పీఆర్ ఎస్ఇ సుదర్శన్, ఇఇలు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

**పాల్వంచ నుండి ప్రగతి భవన్ పాదయాత్ర చేస్తున్నా తెలంగాణ ఉద్యమనాయకులు సయ్యద్ రషీద్ అరెస్ట్ ఖండిస్తూ....**




**(ఇల్లెందు-విజయంన్యూస్)**

ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బత్తుల సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆర్థికంగా, అనారోగ్యాలకు గురి అయినా తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పాల్వంచ నుండి ప్రగతి భవన్ కి పాదయాత్ర గా బయలు దేరిన పాల్వంచ ప్రాంత ఉద్యమ నాయకులు... తెలంగాణ ఉద్యమకారులసంక్షేమ సంఘము కన్వీనర్ సయ్యద్ రషీద్, తన టీమ్ సభ్యులను కొత్తగూడెం జిల్లా టేకులపల్లి వద్ద అరెస్ట్ చేసి, బోడు పోలీస్ స్టేషన్, అక్కడ నుండి ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్, అక్కడ నుండి గుండాల పోలీస్ స్టేషన్ తరలించడాన్ని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అక్రమ అరెస్ట్ లను ఖండించారు. వెంటనే సయ్యద్ రషీద్ తన అనుచరులను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమన్న, రాష్ట్ర మీడియా ఇంచార్జ్ అనంతుల మధు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాధస్ శ్రీనివాస్ రావు, 1969 ఉద్యమ కారుల నాయకుడు కోయ వెంకట నారాయణ, వడ్డే బోయినా వెంకటేశ్వర్లు, వద్యా రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశా కిరణం ఎంపీ నామ

మొదటి పేజీ తరువాయి..

సీఎం వెంట పడి పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేయించడం నామ ప్రత్యేకత అన్నారు. దరఖాస్తు రాగానే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని పేర్కొన్నారు. ఆయన ఎప్పుడూ తన నియోజకవర్గ ప్రజల బాగోగులు గురించే వాకబు చేస్తుంటారని అన్నారు. ఇలాంటి ప్రజా నాయకుడును, సీఎం కేసీఆర్‌ను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకుని, మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు. పని చేసే నాయకులుంటేనే విశాలమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరుస్తున్న నామ నాగేశ్వరరావును కడుపులో పెట్టుకుని కాపాడుకోవాలన్నారు. ఆయన ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ నామకు అండగా నిలవాలన్నారు. సీఎం కేసీఆర్ రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు. కేవలం 9 ఏళ్లలోనే తెలంగాణాను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి, దేశంలోనే నెంబర్ వన్ గా చేసిన సీఎం కేసీఆర్ ను కాపాడుకుంటేనే రామన్నకాలంలో మరింత అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుందని నల్లమల వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరావు, నాయకులు మలీదు వెంకన్న, బత్తుల శ్రీనివాసరావు, తన్నీరు రవికుమార్, జానీబాబా, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

డ్యూయల్ డెస్కులు, గ్రీన్‌చాక్‌బోర్డ్స్ మరమ్మత్తులు, పూర్తయినట్లు, తరగతి అదనపు గదులు, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ సమకూర్చేల విద్యాశాఖాధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను సందర్శించి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాల ఇండెంట్ తెలుసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, ఖమ్మం, సత్తుపల్లి పీఆర్ ఇఇలు కె.వి.కె.శ్రీనివాస్, చంద్రమౌళి, ఆర్.అండ్.బి ఇ.ఇ ఖమ్మం, సత్తుపల్లి శ్యాంప్రసాద్, హేమలత, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, ఈ.డబ్ల్యు.ఐ.డి.సి ఇ.ఇ నాగశేషు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

# వచ్చే సంవత్సరానికి హరితహారం ప్రణాళిక తయారు చేయండి

## సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మే 23(విజయం న్యూస్):**

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా 2023-24 కార్య ప్రణాళిక లక్ష్యం మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో హరితహారం, స్వచ్ఛ సర్వేక్షన్, ఉపాధి హామీ పనులు, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూచించిన లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో బృహత్ పల్లె ప్రకృతి వనాలు, హార్టికల్చర్, టేక్ బండ్ ప్లాంటేషన్, కెనాల్ బండ్, అవెన్యూ ప్లాంటేషన్, హరితవనాలు, కమ్యూనిటీ ప్లాంటేషన్, ఇన్స్టిట్యూషన్



ప్లాంటేషన్, హెూమ్ స్టెడ్ క్రింద 1987750 మొక్కలు నాటుటకు లక్ష్యంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. మండల వారిగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ రూపొందించి లొకేషన్లను గుర్తించినట్లు ఆయన అన్నారు. జిల్లాలోని 589 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించినట్లు, 313068 యాక్టివ్ వేజ్ సీకర్లు ఉన్నట్లు, 69548 వేజ్ సీకర్లు రిపోర్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ కూలీల పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పని ప్రదేశాల్లో ఎండ తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, నీడ, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, పనులు ఎండ తీవ్రత పెరగక ముందే ముగించేలా చూడాలని అన్నారు. జిల్లాలో 754 ఆవాసాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు లక్ష్యం కాగా, 480 చోట్ల స్థల గుర్తింపు చేసి, 468 పనులను గ్రౌండింగ్ చేపట్టి, 460 పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మిగులు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 లో గ్రామ, జిల్లా స్థాయిలో సెల్ఫ్ అసెస్మెంట్ లో నిర్దేశిత లక్ష్యాల మేరకు మార్కులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డివిజనల్ పంచాయతీ అధికారులు పుల్లారావు, ప్రభాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి



## బిజెపి యువనేత బీపీ నాయక్ పిలుపు

**తల్లాడ మే 23 (విజయం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తూ చేపట్టిన నిరుద్యోగ మార్చ్ కార్యక్రమం ఈనెల 27వ తేదీన ఖమ్మం పట్టణంలో జరుగుతున్న తరుణంలో వైరా నియోజకవర్గంలో నుండి వేలాది మంది తరలి రావాలంటూ నిరుద్యోగ మార్చ్ సన్నాహక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ పిలుపునిచ్చారు. రూరల్ మండలం అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు పేరిట కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులు తీవ్రగోసలను పడుతున్నారని, అన్యాయానికి కెసిఆర్ మోసానికి బలవుతూ ఆత్మహత్యలకు చేసుకుంటున్నారని. కేటీఆర్ టీఎస్పీఎస్సీ ద్వారా పరీక్ష పేపర్లను అమ్ముకుంటూ నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఇదే విషయంపై బండి సంజయ్ కుమార్ నిరుద్యోగ మార్చ్ కు పిలుపునిచ్చారని, భారతీయ జనతా పార్టీ అధికారంలో రాగానే నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించడంతోపాటు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తారని భరోసా ఇస్తున్నారన్నారు. యువకులందరూ ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు దోసపాటి కళ్యాణ్, గుప్తా నాగేంద్రబాబు, బిజేపి నాయకులు మోదుగు సెల్వ రాజు, దొంతిబోయిన నరసింహారావు, ఓర్సు నరసింహారావు, కనుమర్లపూడి వెంకటనారాయణ, విసం వెంకటేశ్వర్లు, పోలిమెట్ల వెంకయ్య, కృష్ణయ్య, కొమ్ము విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరాజు యువసేన ఆధ్వర్యంలో అన్నదానాలు

**ఖమ్మం, మే, 23(విజయం న్యూస్):**

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని అన్నం ఫౌండేషన్ లో.. పాత బస్టాండ్ వద్ద అన్నదానాలు జరిపారు. తొలుత అన్నం ఫౌండేషన్ లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, అభాగ్యులు, విధి వంచితుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి అన్నదానం చేశారు. పాత బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సమక్షంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి,కేక్ కట్ చేశారు. అనంతరం అక్కడ సుమారు 1000 మందికి అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా అన్నదాన శిబిరానికి హాజరైన వారంతా.. ఎంపీ రవిచంద్ర ను నిండు మనస్సుతో ఆశీర్వదించారు. ఆయన రాజకీయంగా మరింత రాణించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ నాగుల్ మీరా, సీనియర్ జర్నలిస్ట్ ఆకుతోట ఆదినారాయణ, వద్దిరాజు రవన్న యువసేన సభ్యులు నానబాల హరీష్, రాపర్తి రాజా, సుంకర చిరంజీవి, గౌరిశెట్టి వినోద్, గోలెపు



గణేష్, ఆకుల సాయి, బోయిన కార్తీక్, పత్తి శ్రీను, దోసపాటి కిరణ్, అరుణ్, మహేష్, సాయి, శ్రావణ్ కన్న, ఉమేష్, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్, కరీమ్, ఆకుల వినయ్, గుమ్మడెల్లి హరీష్, ముదిగొండ వినోద్, జక్కుల రాజేష్, జగదీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలపై నిత్యం నిఘా

**ఏన్కూరు. మే 23 (విజయం న్యూస్)**

నకిలీ విత్తనాలపై నిత్యం నిఘా ఉంచినట్లు ఎస్ఐ బాదావత్ రవి, ఏవో నరసింహారావు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా విత్తన డీలర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా ఇతర రాష్ట్రాల నుంచి అనధికారికంగా నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని అన్నారు. అనుమతి లేని పత్తి విత్తనాలను, మిర్చి విత్తనాలను అమ్ముతున్నారని వారి వివరాలు తెలియజేయవలసిందిగా కోరారు.. రైతుల శ్రేయస్సు కొరకు తమ వంతు కర్తవ్యం గా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించినారు. . రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మండల స్థాయి విత్తన టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో విత్తన డీలర్లు పాల్గొన్నారు



# ఆర్టిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ మే 23 (విజయం న్యూస్)**

సమాజంలో ప్రతిఒక్కరు సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామంలో సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో గ్రామంలో ఆర్టిఐ పై అవగాహన సదస్సు, మెరిట్ విద్యార్థులకు సన్మానసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ఏ సమస్యనైనా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అధికారులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు చేస్తున్న పనులను వాటి వివరాలను ఈ చట్టం ద్వారా వారం రోజుల్లో తెలుసుకోవచ్చునన్నారు. ఆర్టిఐ చట్టం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వెంకటలక్ష్మి, కొరకొప్పు డేవిడ్ మెరిట్ విద్యార్థులకు సన్మానం, సమాచార హక్కు చట్టంపై అవగాహన, సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేల్లూరి కృష్ణయ్య, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ మువ్వా మురళి, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్, మండల కన్వీనర్ ఏపూరి సాయి, బోనకల్ మండల కన్వీనర్ మోహన్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నోట్ల మార్పిడి కోసం బ్యాంకుల ముందు నిరీక్షణ

**ఏన్కూరు. మే 23 (విజయం న్యూస్)**



నోట్ల మార్పిడి కోసం ప్రజలు బ్యాంకుల ముందు నిరీక్షిస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ రెండు వేల రూపాయల నోట్ల ను రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో మొదటిరోజు మంగళవారం 2 వేల నోట్ల ను బ్యాంకులో జమ చేయడం కోసం బారులు తీరారు. సమయం ఎక్కువగా ఉన్న మార్పిడి కోసం తొందరపడుతున్నారు. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ నందు నోట్ల మార్పిడి కోసం అధిక సంఖ్యలో ప్రజలు గుమ్మి కూడారు. ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని రోజుకి 2000 వేలు మార్చుకోవచ్చు నని, డిపాజిట్ ఎంతైనా చేయవచ్చునని ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ తెలిపారు

# ప్రజల సమస్యలు వింటూ..భరోసా కల్పిస్తూ..

- 68వ రోజు కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర
- ఇల్లు పింఛన్లు కొలువులు రావడంలేదని మొరపెట్టుకున్న ప్రజలు
- గొంగడి, గొర్రె బహుకరించి అభిమానం చాటుకున్న గొర్ల కాపరి
- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎఐసిసి కార్యదర్శి సంపత్
- పాదయాత్ర శిబిరం నుంచి ఎంపీ కోమటిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భట్టి, సంపత్ తదితర కాంగ్రెస్ నేతలు
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు అడుగడుగునా జన నీరాజనం



(జడ్చర్ల, ఖమ్మం-విజయంన్యూస్)

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 68వ రోజు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల నియోజకవర్గం, నవాబు పేట్ మండలం రుక్మంపల్లి, చెన్నెడ్డిపల్లి, ఇప్పటూరు, మల్లెడ్డిపల్లి, కూచూరు, దొడ్డిపల్లి, కిష్టారం గ్రామాల్లో కొనసాగింది. వడదెబ్బ వల్ల స్వల్ప అస్వస్థత గురైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఐదు రోజుల విరామం తర్వాత రుక్మంపల్లి గ్రామం నుంచి మంగళవారం తిరిగి తన పాదయాత్రను పునప్రారంభించారు. 68వ రోజు 12 కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేసి నేరుగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోగా గ్రామానికి చెందిన గూళ్ల బాలమని పాదయాత్రకి ఎదురు వచ్చి భట్టి విక్రమార్కుని కలిసి ఏడాది నుంచి తనకు పింఛన్ రావడంలేదని మండల కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన ఎవరూ పట్టించుకోవడంలేదని మొరపెట్టుకున్నది. తనకు భర్త లేదని ఉండటానికి ఇల్లు లేదని వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేదని రెక్కల కష్టం తప్ప తమ తమకు ఏమీ ఆస్తులు లేవని తమకు సహాయం చేయాలని వేడుకుంది. తన బిడ్డ పెళ్లికి సాయం చేయించాలని కోరింది.కాకర్లాల నీలమ్మ బట్టి విక్రమార్కను కలిసి తన భర్త పాముకాటు గురై చనిపోయి ఏడాది అవుతున్న వితంతు పెన్షన్ రావడంలేదని గోడు వెళ్లబోసుకుంది. తనకి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని రెక్కల కష్టం తప్ప తమ తమకు ఎలాంటి ఆస్తులు లేవని ప్రభుత్వం నుంచి సాయం చేయించాలని వేడుకుంది. ఉండటానికి ఇల్లు లేకపోవడంతో గుడిసెలో బతుకుతున్నామని ఇల్లు ఇప్పించాలని కోరింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల పింఛన్ ఇస్తామని ఇచ్చారు.



### నా ఆస్తి ఈ గుడిసెనే.. అంటూ భట్టికి మొరపెట్టుకున్న పెంటయ్య

చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోగా గ్రామ శివారులో గొల్ల పెంటయ్య- లక్ష్మమ్మ దంపతులు పాదయాత్రకు ఎదురొచ్చి వాళ్లు నివసిస్తున్న పూరి గుడిసెలోకి భట్టి విక్రమార్కుని తీసుకువెళ్లారు. ప్లాస్టిక్ కవర్లతో వేసుకున్న కప్పు, కర్రలు పాతుకుని దానికి అడ్డం పెట్టుకున్న తడకలు చూయిస్తూ ఇదే మా సొంత ఆస్తి ఈ గుడిసేనే అంటూ.... ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాలుగా ఇంటి కోసం ఎమ్మెల్యే, గ్రామ సర్పంచును అడిగి విసిగి వేసారి పోయామని, ఇప్పటివరకు తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. వానకు తడిసి, ఎండకు ఎండి, చలికి వణుకుతూ, పాములు, తేళ్లతో సహజీవనం చేస్తున్నామని ఇంతటి దౌర్భాగ్య దుస్థితిలో బతుకుతున్న తమకు ఎవరు సాయం చేయడం లేదని తన గుడిసె చూపిస్తూ కన్నీరు పెట్టుకున్నారు. పిల్లలు చదువుకున్నప్పటికీ కొలువులు రాలేదని, వృద్ధాప్యంలో ఉన్న తన తండ్రి వెంకటయ్యకు పింఛన్ రావడంలేదని మొరపెట్టుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే మొట్టమొదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇప్పిస్తానని, చదువుకున్న పిల్లలకు కొలువులు ఇందిరమ్మ రాజ్యంలోనే వస్తాయని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ను గెలిపించుకోవాలన్నారు.

### నాకు ఇల్లు లేదయ్య: హన్మమ్మ

పాదయాత్ర ఇప్పటూరు గ్రామానికి చేరుకోగా కావలి హన్మమ్మ ఎదురొచ్చి భట్టి విక్రమార్క కు దండం పెడుతూ పదేళ్ల నుంచి ఇల్లు రావడం లేదని చదువుకున్న పిల్లలకు కొలువులు లేవని గోడు వెళ్ళబోసుకున్నది. ఈ గవర్నమెంట్ బాగాలేదని మళ్లీ ఇందిరమ్మ రాజ్యమే రావాలని, అప్పుడే మా పిల్లలు మంచి బతుకుతారని వాపోయింది. సార్ మీరు గట్టిగా తిరగండి ఇందిరమ్మ రాజ్యం తీసుకురండి మీ వెంట మేము ఉంటామని చెబుతూ భట్టి విక్రమార్కతో కలిసి పాదయాత్రలో కదం తొక్కింది.

### ఇందిరమ్మ ఇచ్చిన భూమి దున్నుకొని బతుకుతున్నాం

మల్లారెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఎదురొచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను కలిసిన కావలి పెంటమ్మ, బ్యాగరీ ఎల్లమ్మ, యాదయ్య రంగయ్య లక్ష్మమ్మ వెంకటేశం కనగాల నరసింహ తదితరులు తమకు ఇల్లు లేవని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని, ఏడాది నుంచి పింఛన్ కోసం దరఖాస్తు పెట్టుకున్న రాలేదని బుర్ర బుచ్చమ్మ యాదమ్మ అంజమ్మలు భట్టి విక్రమార్కకు మొరపెట్టుకున్నారు. ఇందిరమ్మ ఇచ్చిన భూమిలోనే దున్నుకొని బతుకుతున్నామని ఈ గవర్నమెంట్ మూడెకరాలు ఇస్తామని చెప్పి ఏండ్లు గడుస్తున్న ఇప్పటికి ఒకరికి ఎకరం ఇవ్వలేదని బుర్ర యాదమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. భూములు ఇప్పించాలని , చదువుకున్న తమ పిల్లలకు కొలువులు వచ్చేలా చూడాలని కోరారు.

### ధాన్యం కొంటలేరు

ఇప్పటూరు గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పల వద్ద నిరీక్షించిన రైతులు భట్టి విక్రమార్కను కలిసి ధాన్యం తీసుకొచ్చి పది రోజులవుతున్న కొనుగోలు చేయడం లేదని రైతులు బేస్తరాములు మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులు కల్లాల వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వాపోయారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి పది రోజులు అవుతున్న ఎవరు కొనడం లేదని, అకాల వర్షాలకు ధాన్యం తడవడం తాము ఆరబెట్టడం ఇదే జరుగుతుందని చెప్పుకొచ్చారు. అధికారులతో మాట్లాడి తమ ధాన్యం కొనుగోలు చేయించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ధాన్యం కొనుగోలు అయ్యే విధంగా చూస్తానని భట్టి వారికి హామీ ఇచ్చారు.

### ఇల్లు ఇప్పించండి సారూ...

ఇప్పటూరు గ్రామంలో కిరాయి పెంకుటింట్లో నివాసం చేస్తున్న ముష్టి రామేశ్వరి భట్టి విక్రమార్కుని కలిసి తన ఇంట్లోకి తీసుకువెళ్లింది. రోడ్డుకు మీటర్ కిందికి ఉన్న ఇంట్లోకి తలవంచుకొని వెళ్లిన భట్టి చిల్లుల పడి ఉన్న పైకప్పును చూశారు. రెక్కల కష్టం మీదనే బిడ్డ పెళ్లి చేశామని, కొడుకును ఇంటర్ చదివించిన కొలువు రాకపోవడంతో ఊర్లో కూలి పనికి వెళ తున్నాడని, తమకు ఎలాంటి ఆసరాలేదని, ఆస్తిపాస్తులు లేవని చెప్పారు. నెలకు 1500 కిరాయి చెల్లిస్తూ ఈ చిల్లులు పడిన పెంకుటింట్లోనే బతుకుతున్నామని, తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, బతకడానికి ఇంత భూమి ఇవ్వాలని వేడుకున్నారు. నాలుగు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని తప్పనిసరిగా ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇస్తామని ఇంటి స్థలం కూడా ఇస్తామని భట్టి వారికి హామీ ఇచ్చారు.

### సిలిండర్ ధర పెంచుతూ పోతే.. ఏం తినాలి? ఎట్లా బతుకాలి?

ఇప్పటూరు గ్రామానికి చెందిన ఎం.డి జాఫర్ ఇంట్లో ఉన్న ఖాళీ గ్యాస్ సిలిండర్ తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 400లకు ఇస్తే.. ఇప్పుడున్న ప్రభుత్వాలు 1300 రూపాయలకు పెంచాయి. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశానికి అంటుతున్నాయి. ఏం తినాలి? ఎట్లా బతకాలి? ఈ పాలనొద్దు. ఇందిరమ్మ రాజ్యం తీసుకురండి. కర్ణాటకలో 450 రూపాయలకి ఇస్తున్న సిలిండర్ ను ఇక్కడ కూడా ఇప్పించండి అని వేడుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే ఇప్పిస్తామని భట్టి విక్రమార్క వారికి హామీ ఇచ్చారు.

### గొంగడి, గొర్రె బహుకరించి అభిమానం చాటుకున్న గొర్ల కాపరి

మల్లారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోగా గ్రామ శివారులో ఉన్న గొర్ల కాపరి చెన్నూరి జంగయ్య భట్టి విక్రమార్కను చూసి అభిమానంతో పరిగెత్తుకొని వచ్చి తన మెడలో ఉన్న గొంగడిని తీసి భట్టి విక్రమార్కకు వేసి అభిమానం చాటుకున్నారు. గొర్రె పిల్లను బహుకరించారు.



### భట్టి పాదయాత్రకు ఘన స్వాగతం

సిఎల్ పి నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టి వీర తిలకం దిద్ది స్వాగతించారు. గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అభివాదం చేస్తూ భట్టి విక్రమార్క తన పాదయాత్రను ముందుకు కొనసాగించారు.

### ఎంపీ కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవాబుపేట మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో పాదయాత్ర లంచ్ బ్రేక్ సందర్భంగా విశ్రాంతి సమయంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వీడియో కాల్ చేసి భట్టి విక్రమార్క, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర శిబిరం నుంచి ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న పాట పాడుతూ జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. లాంగ్ లివ్ వెంకన్న అంటూ కళాకారులు నినాదాలు చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

### సంపత్ సంఘీభావం

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మంగళవారం ఇప్పటూరు గ్రామ శివారులో ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. భట్టి విక్రమార్కతో కలిసి పాదయాత్రలో అడుగులో.. అడుగులు వేస్తూ కదం తొక్కారు.



## ఈనెల 27న జరిగే నిరుద్యోగ మార్చ్ ను జయప్రదం చేయండి

**విలేకర్ల సమావేశంలో మాజి ఎంపీ గరికపాటి రాంమ్మోహన్ రావు పిలుపు**

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఈ నెల 27 న ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు గరికపాటి రాంమోహన్ రావు నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు భరోసాను కల్పించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కమిటీ నిరుద్యోగ మార్చ్ కు పిలుపునిచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గడిచిన సుమారు తొమ్మిదన్న ర పాలనలో చేసిందేమీ లేదని ఆరోపించారు. తెలంగాణా లో బి.జె.పి సమస్యలు ఉన్న చోట ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, కొందరి కోసం టి.ఎస్.పి.ఎస్సి పేపర్ ను లీక్ చేశారు..విదేశాలనుంచి వచ్చి పరీక్షలు రాశారని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకున్నారని, కొందరి స్వార్థం కోసం పేపర్ లీక్ చేశారు.పాత్ర దారులు సూత్ర దారుల భార్యలపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మరలా చదువుకోవడానికి కోచింగ్ ఇప్పించాలని, విద్యార్థులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నందన్నారు. బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు ప్రతి జిల్లా లో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, నిరుద్యోగులకు బి.జె.పి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కోనేరు చిన్ని, నున్నారావి, శ్యామ్ రాథోడ్ తదితరులు హాజరైయ్యారు.